# పరిశుద్ధ గ్రంథపు కోతలు

## పాఠము-30



## బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము – 30

# పరిశుద్ధ గ్రంథపు కోతలు

**ముఖ్య గమనిక: ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**

ఈ రోజు మనం బైబిలు యొక్క కోతలు గూర్చి ధ్యానించుకుందాం. ఈ సంఘతిని గూర్చి ఇందులో మనం చదువగలం.

**మత్తయి 13:39**

**"కోత యుగ సమాప్తి" (NIV ఆంగ్లంలో)**

**అనగా దీన్ని అర్థమేమి?**

**లోక అంతం లేక "యుగ" సమాప్తి యందు గల ఈ 'కోత' అనగా నేమి?**

అనగా ప్రతీ "యుగం" లేక "లోకం" ముగింపునందు కోతగా అచ్చట వున్నది.

జ్ఞాపకం చేసుకోవల్సినదేమనగా "యుగం" లేక "లోకం" అనునది మానవుని కొరకైన దేవుని గొప్ప దైవీక ప్రణాళికలో 'కాలవ్యవధి' ని సూచించుచున్నది.!

**కానీ ఈ "కోత" అనగా నేమి?**

కోత అనునది యదార్ధముగా సూచించునదేమనగా ....పొలములో వ్యవసాయం లేక పంటలు సాగుచేసిన తరువాత దాన్ని ఫలితములను ఆఖరిగా సమకూర్చుపని.



**పరిశుద్ధ గ్రంథంలో వ్యవసాయం లేక పంట సాగు అనగానేమి?**

మనం సులభంగా గ్రహించగలం ఈ లేఖన వాక్యభాగం ఎటువంటి యదార్ధమైన పంటసాగును సూచించడం లేదు.

పరిశుద్ధ గ్రథం విధానంలో మనం గ్రహించుటను కల్గినవారమై **"సత్య వాక్యమును సరిగా ఉపదేశించువానిగాను" (సరిగా విభజించు వానిగాను)(2 తిమోతి 2:15)**

వాక్యాన్ని ధ్యానించుటలో వాక్యంలో ఉపయోగించబడిన భాషా విధానమును సరిగ్గా గుర్తించుట ద్వారా సత్యమును గ్రహించగలం.
ఈ లేఖన భాగంను ఇట్టి వెలుగులో మనం చూచునప్పుడు ఇది యధార్ధమైన భాషకాదు కాని సూచన భాషగా వుంది.

**పరిశుద్ధ గ్రంథం ఎక్కువగా సూచన భాషతో నిండియున్నది.**

ఇచ్చుట ప్రయోగింపబడిన సూచన అర్థములను క్రమంగా గ్రహించాలంటే, మొదటగా మనం దాన్ని చిహ్నములనుండి తెలుసుకోవల్సియుంటుంది.

వ్యవసాయమందు 'కోత' అనునది పొలముల నుండి పంటలను / ఫలితములను సమకూర్చునటువంటి కాలమును సూచిస్తున్నది. ఇదియే వ్యవసాయమందు ఆఖరిగా చేయునట్టి పనిగా వుంది. !

కానీ ఈ కోత కాలానికి ముందు వ్యయసాయ ప్రక్రియ ఇమిడియున్నది.

మొదటగా ఒక పొలము అవసరమైయున్నది.

తరువాత అది పొడిగాను వదులుగాను అవ్వడానికి అది దున్నబడాలి.

దాని తరువాత దాన్యము / విత్తనాలు వెదజెల్లాల్సి వస్తుంది.

అటుతరువాత ముఖ్యమైన అవసరంగా వున్న నీరు మరియు సూర్యకాంతి వున్నచోట ఆ పంట ఎదుగు / పెరుగు కాలం వస్తుంది.

ఆఖరిగా....ఒక కాల వ్యవధి ముగించిన తరువాత ఫలితములను సమకూర్చినట్టి 'కోత' జరుగుతుంది. మరియు ఆ పొలము మరియొక్క పంట సాగు కొరకు శుభ్రం చేయబడుతుంది.



**ఈ వ్యవసాయ లక్షణముల తత్వమునే ఈ పరిశుద్ధ లేఖనమునందు చిహ్నముగా దేవుడి యొక్క పనిని తన దైవీక ప్రణాళికలో వివిధ (కాలాల) యుగం కాల వ్యవధిలో దాన్ని నెరవేరడంగా సూచించబడింది.**

ప్రస్తుతం దేవుడు ఈ సంగతిని ఎలా నిర్ధారించాడో ఇందులో చదివి చూద్దాం.

**మత్తాయి 13:38**

**".....పొలము లోకము"**

అవును! దీనిని బట్టి మనం చూచునదేమనగా దేవుని వ్యవసాయ పొలము ఈ లోకము!

కానీ మనం జ్ఞాపకం వుంచుకోవల్సిన విషయం ఏమనగా **రైతులు కూడా తమ పూర్తి పొలములను ఒక్క పంటతోనే సాగు చేయవల్సిన అవసరం లేదు.**

కొందరు ఒక భాగంలో ఒక పంటను మరియొక్క భాగంలో మరియొక్క పంటను సాగుచేస్తారు.

కొందరు తమ పొలములో ఒక భాగంను సాగు చేసి మిగిలిన భాగంను వ్యవసాయం చేయకుండా విడిచిపెడతారు.

**అది రైతుల ఇష్టం!**

అదేవిధంగానే ఇది కూడా దేవునితోనూ మరియు అతని దైవీక ప్రణాళికతోనూ వున్నది!!

దేవుడు కూడా ఒక నిర్దేశించబడిన పనిని "యుగాలు" లేక "ప్రపంచాలు" అని పిలువబడే వివిధ కాల వ్యవధిలో చేస్తూవున్నాడు.

**దేవుడు ఏమి "పనులు" చేస్తూ వున్నాడో మనం ఎలా తెల్సుకోగలం?**

దానిని మనం చాలా స్పష్టంగా ఈ కోతలు అన్న అంశం ద్వారా అర్థం చేసుకుంటాం.!

పరిశుద్ధ గ్రంథంలో మూడు కోతలు పొందుపరచబడియున్నది అవి ఈ క్రింది విధంగా వున్నది.!

**యూదుల యుగపు కోత**

ఇందులో ఉపయోగించబడిన చిహ్నములు 'గోధుమ' మరియు 'పొట్టు'

**సువార్త యుగపు కోత**

ఉపయోగించబడిన చిహ్నములు 'గోధుమలు'మరియు 'గురుగులు'

**మెస్సీయ యుగపు కోత**

ఇందులో ఉపయోగించబడిన చిహ్నములు 'గొఱ్ఱెలు' మరియు 'మేకలు'

**ఇచ్చట ప్రతీ ఒక్క కోత యందు ఉపయోగించబడిన రెండు చిహ్నములు, ప్రతీయొక్క కాలవ్యవధి యొక్క కాలములోనూ మరియు పనిలోనూ ఫలములను మరియు వ్యర్థంను సూచిస్తున్నది.**

ప్రస్తుతం మనం ఈ "కోతలలో" ఒకదాన్ని తరువాత ఒక దానిని తీసుకొని లోతుగా ధ్యానించడం ద్వారా మరియు వివరముగా తెలుసుకోవడం ద్వారా బాగా అర్థంచేసుకోగలం దీనితో ప్రారంభించుకుందాం.

## యూదుల యుగపు కోత

ఈ కాల వ్యవధిలో పొలము – ఇశ్రాయేలు దేశము



ఇది **గోధుమను** మరియు **పొట్టును** వేరుపరచు కోతగా వుంది.

**అనగా యేమిటి ?**

ప్రస్తుతం ఈ కోత యొక్క వివరములను పరిశుద్ధ గ్రంథంలో పొందుపరచిన విధంగా క్రింది వాక్యంలో చదువుదాం.

**మత్తాయి 3:11,12**

**"మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మ మిచ్చుచున్నాను అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను ఆయన పరిశుద్ధాత్మలోను అగ్ని తోను మీకు బాప్తిస్మమిచ్చును."**

**"ఆయన చేట ఆయన చేతిలో ఉన్నది...... ఆరని అగ్నితో పొట్టును కాల్చివేయునని వారితో చెప్పెను."**

అవును! ఇచ్చట "గోదుమలు" మరియు "పొట్టు" మధ్య వేరుపరచు పనిని ప్రధాన ప్రోగుచేయువాడుగా లేక పంట కోయువాడుగా యేసుప్రభువును గూర్చి ఇది మాట్లాడుచున్నది.

**ఈ పొట్టు అనగా నేమి?**

ఇది గోదుమలోని ధాన్యము లేక విత్తనం లేకుండా పై భాగం మాత్రం కప్పియుండేటటువంటిది.లేక ఇది చాలా తేలికైన ఖాళీ పై చెక్క (పై పొర)

అవును! "పొట్టు" అనునది గోధుమ వలె పై భాగం వుంటుంది కానీ లోపలమాత్రం ఎంత మాత్రం పలముయుండదు.

అయితే గోదుమ అనునది పై వైపు వున్న విధంగానే లోపలకూడా వుంటుంది.






మనం చిహ్నములలో చూచిన విధంగానే గోదుమ పైవైపు మాత్రమే కాదు కానీ లోపలివైపు కూడా గోదుమ గానే యుంటుందని సూచిస్తున్నది.!

ఇది నిజమైన ఇశ్రాయేలీయులకు ఒక చిహ్నంగా వుంది. ఈ లాంటి ఇశ్రాయేలీయులను ఇందులో మనం చూస్తాం.

**యోహాను 1:47**

**"యేసు నతనయేలు తన యొద్దకు వచ్చుట చూచి ఇదిగో యితడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఇతనియందు ఏ కపటమును లేదని అతనిగూర్చి చెప్పెను."**



అవును! యేసు ప్రభువువారు నతనయేలును ఇక్కడ నిజమైన 'ఇశ్రాయేలీయుడు' అని గుర్తిస్తున్నాడు.

.....లేక ఎవరైతే ఇరువైపులా అనగా పై భాగం / బయటివైపును **(ఆజ్ఞల యొక్క ఆచారములలోనూ మరియు వాడుకలలోనూ)**

......మరియు లోపలివైపు కూడా (అనగా హృదయమందు) ఇశ్రాయేలీయుడుగా వున్నవారు.

అవును! అతను గోధుమకు ఉదాహరణగా వున్నాడు.

ప్రస్తుతం "పొట్టు" సూచిస్తున్నది బయటికి మాత్రం నిజమైన ఇశ్రాయేలీయులుగా వుండి,లోపలి వైపు అనగా(హృదయములో)మాత్రం ఖాళీగా వున్న ఇశ్రాయేలీయులను.

**అవును! వారు భయటకు మాత్రం యూదులుగా అందరూ భావించు విధంగా వున్నారు కానీ వారి హృదయమందు లేక దేవుని యొక్క వాగ్దానాలపై విశ్వాస గౌరవంగా వారు యూదులు కాదు.**

గొప్ప ఆశ్చర్యం యేమిటంటే విస్తారమైన అధిక జన సంఖ్యగావున్న మత పెద్దలు మరియు గురువులు కూడా ఈ తరగతికి చెందినవారని ఇందులో చదువుతాం.



మత్తాయి 23:13
"అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు మనుష్యులయెదుట పరలోకరాజ్యమును మూయుదురు"

అవును!వాస్తవానికి ఇవే పొట్టుగా ఇచ్చుట చిహ్నముగా సూచించబడింది.

అందువలన ఇశ్రాయేలీయులలోనే రెండు రకాల యూదులును "గోధుమలుగాను" మరియు "పొట్టుగానూ" సూచించు చుండడం మనం చూస్తున్నాం.

ప్రస్తుతం "పొలము" అనే ఇశ్రాయేలీయుల దేశం యేసు ప్రభువువారి మొదటి రాకడలో కోత కొరకు పండినదిగా / పూర్తిగా పెరిగినదిగా వున్నదని అతన్ని మాటలలోని మనం గ్రహించగలం,క్రింది వాక్యంలో.

**యోహాను 4:35,36**

**"ఇంక నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని మీతో ......"**

అవును! అనేక మంది యేసు ప్రభువారి ఈ మాటలు యొక్క అర్ధాలకు ఎంతో ఆశ్చర్యపోయారు.

ఎందుకొరకు యేసు ప్రభువు ఇశ్రాయేలు యొక్క పొలములు వ్యవసాయం గూర్చి ఎదో చెప్పుచున్నాడని వారు ఆశ్చర్యపడ్డారు!
అతను వ్యవసాయపు అలోచనలను కల్గియున్నాడా?

**కాని ఈ రోజు మనం యేసు ప్రభువు వారు వాస్తవానికి యూదుల యుగపు దేవుని యొక్క పని ముగింపునకు/అంతమునకు వచ్చినదని సూచించడం మనం గ్రహిస్తాం.**

**కావున ఈ పొలములో ఎవరు "విత్తనములు" విత్తారు?**

**మరియు ఆ "విత్తనములు" ఏమి?**

**మరియు చేయుబడినటువంటి "దున్నే" పనిని గూర్చి ఏమిటి?**

దీనికి జవాబును ఇందులో పేర్కొని యుండడం మనం చదువుతాం.

**యోహాను 4:38**


**"మీరు దేనినిగూర్చి కష్టపడలేదో దానిని కోయుటకు మిమ్మును పంపితిని ఇతరులు కష్టపడిరి మీరు వారి కష్టఫలములో ప్రవేశించుచున్నారని చెప్పెను."**

ఈ "ఇతరులు" అనగా ప్రవక్తలు మరియు పరిశుద్ధులు వీరు విత్తనములు వెదజల్లినవారు అనగా ఇశ్రాయేలీయులు యొక్క మెస్సీయ వస్తాడని మరియు దేవుని రాజ్యంలో ఇశ్రాయేలు దేశం దేవుని ఆశీర్వాదములతో నిండియుంటుందని ప్రవచనాలను వెదజల్లినవారు.

## ఈ "దున్నడం" గూర్చి యేమిటి?

## "దున్నడం" అనగా నేమి?

**దున్నబడడం** అనునది భూమిని చీల్చునటువంటిది అనగా గట్టిగా వున్న భూమిని మొనదేలిన పరికరంతో అనగా నాగలితో దున్ని మట్టిని వదులుగానూ తరువాత విత్తబడు "విత్తనం" మట్టిలో మరుగవుటకు సిద్ద పరచబడివుంటుంది.



ఇశ్రాయేలు దేశమంతయు కూడా ముందుగానే దున్నబడి/దేవుని యొక్క మాటలను విత్తనములను పొందుకోవడానికి వారిని ఐగుప్తులో వారి బానిసత్వం ద్వారాను దాస్యపు అనుభవాల ద్వారానూ సిద్దపరచబడియున్నారు.

ఇది ఇశ్రాయేలీయుల యొక్క నేలనులేక హృదయాలను అనుభవాలతో "దున్నుట."

## "దున్నబడిన" తరువాత యేమి పని?

అటు తరువాత యూదుల యుగంలో ఒక కాల వ్యవధి మొత్తం ఈ "విత్తనాలు" పెరుగుటకు అనుమతించబడింది. అది ఇశ్రాయేలు పొందుకున్న కాలమైయున్నది. అనగా దేవుని యొక్క దైవీక రక్షణ యొక్క సూర్యకాంతిని

మరియు పోషణను మరియు వారి చరిత్రయందు కాలమునుండి కాలము వరకు విడుదలను పొందుకున్నారు.

తరువాత వారు కూడా తరచుగా "నీళ్ళు" అనే దేవుని యొక్క సూచనలను,హెచ్చరికలను మరియు ప్రోత్సాహములను మెస్సయ్య నుండి మలాకీ వరకు గల ప్రవక్తల నోటి ద్వారా నీళ్ళను పొందుకున్నారు.

అందువలన "సూర్యరశ్మి" మరియు "నీళ్ళను" వారి సరియైన సక్రమైన ఎదుగుదలకు కల్పించబడింది.!!

అందువలన **"కోతకాలము"** అచ్చట వచ్చినది మరియు ఇశ్రాయేలు దేశమందు ఆ కాలమందు కోత **కోయువారుగా యేసు** ప్రభువు కూడా ప్రధానమైన పంట పోగుచేయు వారుగా అచ్చట ఆసన్నమైన్నాం.



**ప్రస్తుతం ఈ కోతలు ఎలా జరగనుంది?**

జవాబును ఇందులో మనం చదువుతాం.

**మత్తాయి 3:12**

**"....చేట ఆయన చేతిలో ఉన్నది ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రము చేసి గోధుమలను కొట్టులోపోసి, ఆరని అగ్నితో పొట్టును కాల్చివేయునని....."**

## యేసుప్రభువు తన చేతిలో కల్గియున్న ఈ చాట అనగానేమి?

చాట విసరగా కల్లు గాలిచేత "గోధుమలను" మరియు "పొట్టును" వేరుపరచబడుతుంది. అనగా భారం కల్గియున్న విత్తనం నుంచి తేలికైన "పొట్టు" గాలిచే దాన్నినుంచి దూరంగా ఎగిరిపోతుంది. అదేవిధంగానే యేసుప్రభువువారిచే పలుకబడిన సత్యాలు అధేవిధంగా ప్రభావాన్ని ఇశ్రాయేలు యూదుల యందు సంభవించింది అనగా "గోధుమలు" లేక నిజమైన ఇశ్రాయేలీయులు అతనికి చెవియొగ్గినవారై మరియు అతన్ని

'కృప మరియు సత్యము' (యోహాను 1:17)



అను బోధలకు,సమస్తమును పరిత్యజించిన వారై అతన్ని వెంబడించుటకు మరియు అతన్ని శిష్యులుగా అతనితోపాటు నిలువబడి యున్నారు.

**వారే 'గోధుమ' కు చెందిన వర్గం / తరగతి వారు.**

మరియు ఈ "పొట్టు" గూర్చిన సంగతేమిటి?

యేసుప్రభుని మరియు అతన్ని సత్యమైన బోధలను విసర్జించిన ఇశ్రాయేలు దేశపు మిగిలిన జనులందరూ వారికి వారే నిజమైన ఇశ్రాయేలీయులు కాదు అని రుజువు

పరచుకొనుచున్నారు కానీ వారు బయటకు మాత్రం లేక వెలిచూపుకుమాత్రం ఇశ్రాయేలీయులు.

అవును! వీరు నామకార్ధ ఇశ్రాయేలీయులు వారు పేరుకు మాత్రమే వున్నారు!

## వీరు "పొట్టు" వర్గమునకు చెందినవారు!

**వీరు "పొట్టు" వర్గమునకు చెందినవారు! "గోధుమలకు" మరియు "పొట్టునకు" ఈ కోత యందు ఏమి సంభవించునది?**

మరలా ఇందులో నుంచి చదువుదాం.

**మత్తాయి 3:12 – "గోధుమలను కొట్టులో పోసి"**



ఈ గోధుమల తరగతికి చెందిన నిజమైన ఇశ్రాయేలీయులను ఇశ్రాయేలీయులలో నుంచి యేసు ప్రభువు ద్వారా వేరుపరచబడి కొట్టులో / గిడ్డంగిలో పోయబడ్డారు.

వీరితో యేసుప్రభువు యొక్క సంఘమునకు,యూదుల వద్దకే మొదటి పిలుపు వెళ్లిందని మనం ఇందులో చదివి చూస్తాం.

## రోమా 2:9,10

**"…..మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడా….."**

వాస్తవానికి యేసు క్రీసుయొక్క సంఘములో మొదటి సభ్యత్వం నిజమైన యూదునికే.

**పన్నెండుగురు అపొస్తులులందరూ యూదులే!**

మరియు మొదటగా "నమ్మకముంచినది" కూడా యూదులే పెంతెకొస్తు దినాలలో అని ఇందులో మనం చదువుతాం.

## అపొస్తల కార్యములు 2:41

**"కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి."**

మరియు సంఖ్య 'ఐదువేలు' నకు హెచ్చరించబడిందని మనం (అ.కా 4:4) లో చదువుతాం.

అవును! వీరే ఇశ్రాయేలు యొక్క "గోధుమలుగా" కొట్టు / ఖజానాలో "చేర్చబడిరి."

**అటుతరువాత ఈ "పొట్టునకు" ఏం జరిగింది?**

చదువుదాం…

## మత్తాయి 3:12

**"….చేసి గోధుమలను కొట్టులోపోసి, ఆరని అగ్నితో పొట్టును కాల్చివేయునని…."**

**దాని యొక్క అర్థమేమి?**

మనం జ్ఞాపకం చేసుకోవల్సిన విషయం ఏమనగా "గోధుమ" మరియు "పొట్టు" అనునది చిహ్నములు / గురుతులు అదే విధంగా 'ఆరని అగ్ని' కూడా ఒక చిహ్నము!

**కావున ఈ చిహ్నము యొక్క అర్థమేమి?**



"అగ్ని" అనగా పరిశుద్ధ గ్రంథమందు దేవుని యొక్క **"న్యాయతీర్పు"** అని అర్థం.



అవును! దేవుని న్యాయ తీర్పు అనునది రెండు ఉద్దేశ్యము కొరకు వుంటుంది.

పాపమును నిర్మూలించడానికి.

మానవ హృదయాలను శుద్ధీకరణ చేయడానికి....

ఈ రెండు లక్షణములు కూడా అగ్ని ద్వారా మాత్రమే కనుగొనబడుతుంది మరియు సూచించబడుతుంది. అందువలన అగ్ని అను చిహ్నము దేవుని యొక్క న్యాయతీర్పునకు పొందికైన చిహ్నముగా వున్నదని మనం ఇందులో చదువుతాం.

దానియేలు 7:10 మరియు యెషయా 66:15,16
మరియు లేఖనాలలో ఇతర అనేక చోట్ల చదువుతాం.

ఇచ్చట "పొట్టుగా" నున్న ఇశ్రాయేలు దేశమును సూచించుచున్నది మరియు "అగ్ని" అనునది ఇశ్రాయేలు దేశంపై గొప్ప శ్రమలకాలం క్రీ.శ 33 నుండి రానైయున్న న్యాయతీర్పును సూచిస్తున్నది. యేసు ప్రభువువారు కూడా ఈ మాటలను చెప్పాడు.

**మత్తాయి 23:38**
**"ఇదిగో మీ యిల్లు మీకు విడువబడియున్నది"**



క్రీ.శ 70 లో దేశముగా తనకు తానే నిలిపి వేయుటకు మరియు ప్రపంచమంతటి దేశాలకు ప్రజలందరూ చెదరగొట్టబడునంత వరకు మరియు ఆ భూమి ఏకాంతంగా / పరదేశిగా విడువబడుతుందని మనం ఇందులో చదువుతాం.

**జెకర్యా 7:14**

**"మరియు వారెరుగని అన్యజనులలో నేను వారిని చెదరగొట్టుదును. వారు తమ దేశమును విడిచినమీదట అందులో ఎవరును సంచరింపకుండ అది పాడగును ఈలాగున వారు మనోహరమైన తమ దేశమునకు నాశనము కలుగజేసియున్నారు."**

### "ఆరని అగ్ని" అనునది యేమిటి?

"ఆరని అగ్ని" అనగా ఇశ్రాయేలీయులు తప్పించుకొనలేనటువంటి మరియు నిరాకరించలేనటువంటి......ఆగిపోనటువంటి శ్రమలను న్యాయ తీర్పును సూచిస్తున్నది.

అది వారిపై వారడిగిన విధంగానే సంభవిస్తుందని ఇందులో చదువుతాం.

**మత్తాయి 27:25**


**"అందుకు ప్రజలందరువాని రక్తము మా మీదను మా పిల్లలమీదను ఉండుగాకనిరి."**

అవును! ఈ అగ్ని యొక్క న్యాయతీర్పు ఇశ్రాయేలీయులకు క్రీ.శ 70వ సంవత్సరం లో నెరవేరింది.

ప్రస్తుతం మనం పరిశుద్ధ గ్రంథంలోని మనం చూచిన రెండవ కోత వద్దకు వద్దాం.

## సువార్త యుగపు కోత

ఇచ్చట పొలము అనునది ప్రపంచంలోని ప్రతీ దేశపు క్రైస్తవుల భాగములు.



ఈ "కోత" యందు "గోధుమలు" మరియు "గురుగులు" అని చిహ్నములుగా వున్నవి వేరుపరచబడుతుంది.

## దీని యొక్క అర్థం యేమిటి?

ఈ "కోత" గూర్చి మరియు దీని వివరములను ప్రస్తుతం చదువుకుందాం.

**మత్తాయి 13:30**

**"కోతకాలమువరకు రెంటినికలిసి యెదుగ నియ్యుడి కోతకాలమందు గురుగులను ముందుగాకూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను."**

అవును! ఇచ్చట "గోధుమలు" అంటే మనం నిజమైన క్రైస్తవులుగా ముందు కోతలో యూదులను సూచించినదిగా చూచిన దానివలె ఇచ్చట కూడా వుందని మనం గ్రహించాలి. మరియు ఈ గోధుమలు నిజమైన క్రైస్తవులుగా మారిన అన్యులను సూచిస్తున్నది.

## ప్రస్తుతం, గురుగులు అనగానేమి?

దీనికి జావాబును పొందుకోవడానికి మరియు ఈ సంగతిని అర్థంచేసుకోవడానికి మనం తప్పక ఈ క్రింది వాక్యభాగంను పూర్తిగా చదవవలెను.

**మత్తాయి 13:24-30**

**“ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను, ఏమనగా పరలోకరాజ్యము, తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్యను గురుగులు విత్తిపోయెను. మొలకలు పెరిగి గింజపట్టినప్పుడు గురుగులు కూడ అగపడెను. అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతనియొద్దకు వచ్చి అయ్యా, నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తితివి గదా,అందులో గురుగు లెక్కడనుండి వచ్చినవని అడిగిరి. ఇది శత్రువు చేసిన పని అని అతడు వారితో చెప్పగా, ఆ దాసులు మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా? అని అతనిని అడిగిరి. అందుకతడు వద్దు గురుగులను పెరుకుచుండగా, వాటితోకూడ ఒకవేళ గోధుమలను పెల్లగింతురు. కోతకాలమువరకు రెంటినికలిసి యెదుగ నియ్యుడి కోతకాలమందు గురుగులను ముందుగాకూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను.”**


ఇచ్చట ఈ ఉపమానంలో క్రీస్తు సంఘము యొక్క చరిత్రను, సువార్త యుగకాలంలో దాని పుట్టుకను మరియు అభివృద్ధిని తెలుపుచున్నది.

**కానీ చాలా ముఖ్యమైన అంశం గమనించదగినది ఏమనగా ఒక్క పొలములోనే రెండు విత్తనాలుగా నాటబడింది.**

- వాక్యం 24లో “మంచి విత్తనం” “గోధుమను” ఇచ్చునదిగా ..
- వాక్యం 25- శత్రువు ద్వారా విత్తబడిన “విత్తనము” “గురుగులను” ఇస్తుంది.

## ప్రస్తుతం మంచి విత్తనం అనగా నేమి?

**లుకా 8:11 - “.... విత్తనము దేవుని వాక్యము.”**



అవును! ఇది "రాజ్యము యొక్క సువార్త" (మతాయి 9:35)

"ఒక మనుష్యుని" ద్వారా "మంచి విత్తనము" విత్తబడింది. ఈ యొక్క విషయంలో క్రైస్తవసంఘం యొక్క స్థాపకుడు మన ప్రభువైన యేసు క్రీస్తు మరియు సువార్త భోధించడం ద్వారా ఈ పనిని సూచుస్తున్నది.

అతనే అయినప్పటికీ తన్ను తానే నిరోధించుకొని...

(మత్తాయి 15:24) "ఇశ్రాయేలు ఇంటివారై నశించిన గొఱ్ఱెలయొద్దకే గానీ." వారికి మాత్రమే ప్రకటించడానికి మరియు ఇశ్రాయేలును విడిచి భయటంతటిలో సువార్తను తీసుకెల్లడానికి తన అపొస్తలులకును మరియు శిష్యులకును భాధ్యతను అప్పగించడానికి ఇందులో మనం చదువుకుంటాం.

**అపొస్తల కార్యములు 1:8**

**"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును"**



వారు సువార్తను ప్రకటించారు మరియు లేఖనాలనుంచి సత్యమును– **"అతి పరిశుద్ధ విశ్వాసంగా"** (యూదా20) బోధించెను.కాని ఒక కాలమందు ఈ "మనుష్యులు నిద్రించారు" లేక మరొక్క మాటలో చెప్పాలంటే "అపోస్తలులు" మరణించారు.

**ప్రస్తుతం "మనిష్యులు నిద్రించునప్పుడు" వచ్చిన ఆ శత్రువు ఎవరు?**

దీనికి గల జవాబును ఇందులో చదువుకుందాం.

**మత్తాయి 13:39**

**"వాటిని విత్తిన శత్రువు అపవాది....."**

అవును! అది అపవాదియైన సాతాను.

ఇది "మనుష్యులు నిద్రించినప్పుడు" లేక ఆదిమ సంఘచరిత్రలో మొదటి శతాబ్దం తరువాత అపోస్తలలు మరణం పొందిన తరువాత అపవాది ఏమి చేస్తాడు అన్నది ఒక చిత్రముగా వుంది.

**ప్రస్తుతం అదే గోధుమ పొలములో లేక సంఘములో ఏ "విత్తనం" అపవాది విత్తాడు?**

అపవాదిచే విత్తబడిన విత్తనం ఏదనగా తప్పులు మరియు తప్పుడు సిద్ధాంతాలు.

**ప్రతీ సత్యము కూడా క్రమ పద్ధతిలో తప్పులుతో కూడిన, నకిలీ చేయబడింది.**

ఇది ప్రవచనంగా అపోస్తలుడైన పౌలు ద్వారా చెప్పబడింది.

**1తిమోతి 4:1,2**

**"అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు."**

అవును! ఇవన్నియు మనం ముందుగానే ధ్యానించుకున్న పాఠాలలో తెలుసుకున్న అపద్ధ సిద్ధాంతాలుగా వున్నవి. క్రింది విధంగా

**1.మానవ ఆత్మయొక్క అమరత్వం**

**2.హింసాత్మక ప్రదేశమైన నరకం యొక్క సిద్ధాంతాలు**

**3.దేవుడు త్రిత్వంగా వున్నాడన్న సిద్ధాంతం మరియు ఇలాంటి అనేక తప్పుడు బోధలు పరిశుద్ధగ్రంథంలో ఎచ్చటా కనుగొనని సిద్ధాంతాలు.**

అవును! అందువలన యేసుప్రభువు యొక్క సత్యపు బోదలు / సిద్ధాంతాలు, దేవుని యొక్క పరిశుద్ధాత్మ మరియు సువార్తలు మారిపోయింది.

దీనినే అపొస్తలుడైన పౌలు స్పష్టంగా మనకు బోధిస్తున్నాడు ఈ క్రింది వాక్యంలో

**2 కొరింథీ 11:4**

**"ఏలయనగా వచ్చినవాడెవడైనను మేము ప్రకటింపని మరియొక యేసును ప్రకటించినను, లేక మీరు పొందని మరియొక ఆత్మను మీరు పొందినను,మీరు అంగీకరింపని మరియొక సువార్త మీరు అంగీకరించినను, మీరు వానినిగూర్చి సహించుట యుక్తమే."**

**అవును! "నిజమైన" యేసు కనుమరుగై మరియొక్క యేసు బోదించడానికి మొదలుపెట్టాడు.**

"మరియ కుమారుడు" ఆమె అతనిని ఏది అడిగినా చేయగలడని.

తండ్రి యొద్దకు "మార్గంగా" వున్నది లేఖనాలలో చాలా స్పష్టంగా ఇందులో బోధిస్తున్నది.

**యోహాను 14:6 – "యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు."**

తండ్రి సర్వశక్తి గల దేవుడు తానే ఇతనిని చేశాడు కానీ తమిళంలో యేసు ప్రభుని "యేసప్ప" అనగా యేసు తండ్రి అని సూచించబడుచున్నది.



"అద్వితీయ / ఏకైక కుమారుడుగా" వుండి మరియు  సృష్టి అంతటిలో మొదటి పుట్టుకగా,పరలోకపు తండ్రిచే మొదటగా నేరుగా సృష్టించబడి నాడు. కానీ అతను దేవుళ్ళ యొక్క త్రిత్వంలో రెండవ వ్యక్తిగా వచ్చాడు.

సర్వసత్యములోనికి నడిపించునట్టి "నిజమైన" పరిశుద్ధ ఆత్మను కోల్పోయి,మూర్ఛ(నరముల వ్యాధి వల్ల కలుగు మూర్ఛ)కలిగించు,నవ్వించునట్టి నాట్యమాడుపించునట్టియు మరియు పరిశుద్ధాత్మ కారణంగా వుండడం చూస్తున్నాం. వాంతి చేసుకొనుట కూడా పరిశుద్ధాత్మ ద్వారా సంభవించునది అని అంగీకరిస్తున్నారు.



"నిజమైన" సువార్త అనగా పరలోకరాజ్య సువార్తను కనుమరుగుచేసి 'మరియొక్క సువార్తను' ప్రకటించడం ప్రారంభించబడింది..

అవును! "నరకం" నుంచి నిత్య హింసాత్మకం నుంచి ఆత్మలరక్ష యొక్క సువార్త వాక్యం ప్రకటించుచుండగా  అన్ని ఆత్మలు కూడా రక్షింపబడుచున్నది మరియు కల్వరి సిలువపై యేసుప్రభువు వారి త్యాగబలి ద్వారా జీవానికి  పునరుత్థానము / లేపబడుతాము అను ఒక హామీని పొందుకున్నాం. (1 కొరింథీ 15:22)


ఈ రోజుల్లో ఎక్కువ "ప్రసిద్ధిగాంచినదేమనగా శ్రేయస్సు కొరకైన సువార్త" మరియు దేవుని పిల్లలుగా అతను వారిని ధనవంతులుగానూ మరియు సంపన్నులుగానూ వుండాలని ఆశిస్తున్నాడు అది మనం పొందడానికి అధికారం గలవారమని లేఖనాలలో అపార్థములపై ఆధారపడి వున్నారు.

**ఈ విధంగా ఫిలిప్పీ 4:19 – "....దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును."**

మరియు **ఎఫెసీ 3:20 – "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి......"**

అవును! ఇవన్నియు పూర్తి అజ్ఞానంలో / తెలివిలేనితనం లో చేస్తున్నారు కానీ మనకు విశ్వాసంలో శ్రమలు మరియు మరణం అనేక ఇబ్బందులు కల్గుతాయని ఇటువంటి వాక్యాలు అపొస్తల కార్యములు 14:22 మరియు 2 తిమోతి 2:11,12 స్పష్టంగా మాట్లాడుచున్నది.

ఇంకను ఒక "యేసు క్రీస్తు యొక్క సువార్త" ప్రకటిస్తున్నది ప్రభువైన యేసు మాత్రమే నిజమైన దేవుడు అని ప్రకటిస్తున్నారు.అయితే ప్రభువైన దేవుని వాక్యాలు చాలా స్పష్టంగా యోహాను 17:3 లో తెలుపుచున్నది.



**......సంవత్సరాలుగా ఇటువంటి "సువార్తలు" ఎన్నెన్నో వున్నాయి.!**

ఇవన్నియు తప్పుడు సిద్ధాంతాలు / బోధలు గురుగులుగా పిలువబడే "విత్తనాలు" క్రీస్తు "పొలంలో" లేదా సంఘంలో శత్రువైన సాతానుని ద్వారా వెదజల్లబడింది.

**ఈ గురుగుల చిహ్నము అంటే ఏమిటి?**

ఈ "గురుగుల" పంట కూడా బయటకు చూడడానికి ఖచ్చితంగా గోధుమల పంట వలె వుంటుంది. సాధారణముగా గురుగుల పంట పొలాలవైపు చూచినప్పుడు అది ఖచ్చితంగా గోధుమల పంట యే అని బావిస్తారు కానీ వాస్తవానికి అది గోధుమ కాదు. ఇది వృక్షశాస్త్ర నియమం ప్రకారం **"the bearded darnel"** అంటారు.

**దీనిని చాలా జాగ్రత్తగా దగ్గరగా పరిశీలించినప్పుడు మాత్రమే దీని వ్యత్యాసం బయలుపడుతుంది.**



దీని విత్తనాలు నలుపు రంగులో వుంటుంది కాని గోధుమలకు బంగారు వర్ణం.

ఇది గోధుమల వలె విత్తనాలు భారంగా కాకుండా చాలా తేలికగా వుంటుంది.

ఇవి గురుగులు పంట చాలా తేలికగా వుండడం వల్ల గాలిని అడ్డుకొని నిలబడగలదు కానీ గోధుమ పంట గోధుమల బరువు వల్ల గాలికి క్రిందకు వంగి పోతుంది.

ఈ గురుగులును ఒకవేళ తినినట్లయితే ఇది చాలా విషపూరితంగా మరియు వాంతులు సంభవిస్తుంది.

ఇవి గోధుమ గింజ వలె జీవానికి ఆహారమై యుండదు!

## ఇవన్నియు దేనిని అర్ధమిస్తున్నది?

ఇది పొలముగా నున్న సంఘములలో రెండు రకాల క్రైస్తవులు  వున్నారని సూచిస్తున్నది దానినే గోధుమలు మరియు గురుగులు గా చిహ్నములుగా సూచించబడుతుంది.

**"గోధుమలు"**



క్రైస్తవులను సూచిస్తున్నది అనగా ఎవరికైతే యదార్ధముగానూ మరియు వారి విశ్వాసమును సత్యముపై ఆధారం చేసుకొని, పరిశుద్ధ గ్రంథమునకు అనగా దేవుని మాటలకు విధేయత చూపడంలోనూ, మరియు క్రీస్తు యొక్క ఆలోచనలను కలిగి విధేయత కలిగినవారే.....

**"గురుగులు".**



అనగా ఎవరైతే వెలిచూపునకు మాత్రం మరియు పేరుకు మాత్రం క్రైస్తవులుగా వుంటారు కాని పరీక్షలు సంభవించినప్పుడు గురుగులవలె మనం చూచిన విధంగా క్రింది వ్యత్యాసములను భయలుపరచుటను సూచిస్తున్నది.

## "ధాన్యాలు నలుపుగా వుండుట"



ఇది "విత్తనమును" లేక తప్పుగా వున్న సిద్ధాంతంను మరియు నమ్మకాలను సూచిస్తున్నది. మరియు అపవాది (నలుపు) మరియు దేవునిది (బంగారపు) కానిది **(మనం పాఠము సంఖ్య31 ప్రత్యక్షపు గుడారము అను పాఠం నందు పరిశుద్ధ స్థలంలోనూ మరియు అతి పరిశుద్ధ స్థలంలోనూ ఏ విధంగా పరికరాలు బంగారంతో నిర్మించబడినదో అనగా దేవుని దైవీక స్వభావంను సూచించు నట్టి బంగారంతో నిర్మించబడిందో ధ్యానించుకున్నాం.)**

## ధాన్యాలు చాలా తేలికగా నుండుట

ఈ "విత్తనాలు" లేక సిద్ధాంతాలు (ఉపదేశాలు) సత్యము యొక్కయు మరియు లేఖనాల యొక్క ప్రధానముల బలమును లేని దానిగా బలహీనమైన సిద్ధాంతాలను సూచించుచున్నది.

ఇవి అన్నియు లేఖనాలలో కనుగొనబడునటువంటివి.

అందువలన ఏదైన లేఖనాల చర్చనీయం సంభవించినప్పుడు లేక పరిశుద్ధ గ్రంథం నుండి నమ్మదగిన ధ్యానాలకు ప్రవేశించినప్పుడు ఇలాంటి క్రైస్తవులు ఒక తిరస్కారంతో కలుస్తారు మరియు దీనితో పాటుగా వాధనకు నడిపిస్తారు ఉదాహరణకు:– త్రిత్వం ను గూర్చిన ఉపదేశం.



### "గాలికి నిరోధకంగా వుండుట"

అనగా భోదనలు క్రీస్తు యొక్క ఆత్మ అందించునట్లుగా కాకుండా అనగా ఈ దుష్ట ప్రపంచంలో "గాలి" వంటి శోధనలకు లోనై (వంగి) ఓపికతో జరుగుతుందన్న ఉపదేశం కాకుండా కొంత కాలం తర్వాత "కీడుకు ప్రతికీడు" (రోమా 12:17)చేయుటకు తిరిగి అడ్డుకొనే / ఎదుర్కొనే ఆత్మగా అడుగుదురు.

### విషపూరిత మరియు వాంతులు సంభవించు విత్తనం

"దుష్టుని యొక్క బోధనలను" ఇది సూచిస్తుంది జీవం కల్పించని భోదనలని "అంగీకరించడం" ద్వారా అనగా విషపూరితమైన అబద్ద బోదలు త్రిత్వం, నరకం అనునది నిత్యము హింసాత్మకమైన స్థలంగానూ ఆత్మకు మరణం లేదు మొదలగు వాటిని "పొందుకొని / అంగీకరించడం" ద్వారానూ వినియోగపరచడర ద్వారానూ "ఎక్కువగా వాంతులు" లేక విస్తారంగా మాట్లాడడం సంభవిస్తుంది. ఎందుకనగా ఇవి లేఖనాలలోని సత్యంపై ఆదారపడి వాటికనుగుణంగా లేదు గనుక మరియు ఇది కాలం చెల్లినదిగానూ, కుళ్ళినదిగాను వుంది గనుక వీటిని (ఈ బోధలను) వివరించుటకు మరియు నిజమని సమర్థించుటకు ఎక్కువగా వాంతులు వంటి మాటలు మాట్లాడవల్సివస్తుంది.

అందువలన సంఘము యొక్క ప్రస్తుత రోజు స్థితిని గూర్చి ఒక ప్రవచనం చదువుదాం ఇందులో

**యెషయా 28:8**

**"…. భోజనపు బల్లలన్నియు వాంతితోను కల్మషముల తోను నిండియున్నవి……"**

### ఈ వాక్యపు అర్థమేమి?

ఖచ్చితంగా ఈ "బల్లలు" ప్రత్యక్షముగా భుజించుట కొరకు గల ప్రత్యక్షమైన బల్ల కాదు గానీ ఇది ఆత్మీయమైన ఆహారం వడ్డించేటటువంటి "బల్లను" సూచిస్తున్నది.

అవును! ఇది వివిధ సంఘాలలో అత్మీయమైన ఆహారాన్ని పంచడాన్ని మరియు వినియోగ పరచుకోవడాన్ని తెలుపుచున్నది.

**ఇది ఈ రోజు సంఘాలలో గల భోదనా ఆలోచనలకు మరియు ప్రకటన విధానాలకు ఒక ప్రవచనంగా వుంది!**



అవును! ఈ “వాంతి” “అజీర్ణమైన / జీర్ణం కాని ఆహారాన్ని” లేక స్పష్టంగా భోధపడని ఉపదేశాలను అనగా త్రిత్వము వంటిది సూచిస్తున్నది.

మరియు “కల్మషము” అనునది మానవ తత్వం (జ్ఞానపు మూల స్వభావాలు) మరియు ‘తర్కాలు’ (చమత్కారపు ఊహలు) వేధికపై నుంచి పలుకబడినటువంటిది అనగా ‘డార్విన్ పరిణామ సిద్దాంతం’ అనగా పరిశుద్ధ గ్రంథంలో ఆధారం లేని దాన్ని గూర్చిన భోధనలు.

అవును!ఈ రోజు సంఘాలలోని బోదలు గమనిస్తే సత్యవాక్యం కొదువైయుండి మరియు దేవుని గౌరవించాలన్న ఉద్దేశ్యం లేదుగానీ మనుష్యుని గౌరవించడం / మర్యాద పరచడమే వారి ముఖ్యలక్ష్యంగా వుంది.

అవును! ఈ “వాంతి” “జీర్ణం కాని ఆహారాన్ని” తెలుపుచున్నది ప్రస్తుతం ఈ రెండు విధాల క్రైస్తవులు కోత సమయమందు వేరుపరచబడుదురు. అని క్రింది వాక్యంలో చదువుతాం.

**మతాయి 13:30**

**"కోతకాలము వరకు రెంటినికలిసి యెదుగ నియ్యుడి "కోతకాలమందు గురుగులను ముందుగాకూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో....."**

అవును! ఇది **"గురుగులు"** నుండి **"గోధుమలను"** వేరుపరచడం అనగా నామకార్థ క్రైస్తవుల నుండి నిజమైన క్రైస్తవులును వేరుపరచడాన్ని తెలుపుచున్నది.

## ఇది ఎలా చేస్తారు?

మనం చదువుతాం ఇది "కోతగాండ్ర" ద్వారా జరుగుతుందని.

**ఈ "కోతగాండ్రు" లెవరు?**

వారిని గూర్చి ఇందులో చదువుకుందాం.

**మత్తాయి 13:39 – "...... కోతకోయువారు దేవదూతలు"**

ఇచ్చుట **"Angel"** అను పదము **"Aggelos"** అను గ్రీకు భాష నుండి వచ్చింది.(**strongs greek no–** 32)అనగా **messenger** దూత/సందేశకుడు / రాయబారి అది మానవ జీవి అయినను సరే లేక ఆత్మీయమైన జీవి అయిననూ సరే కావచ్చు.

## ప్రస్తుతం గోధుమలను కోత కోయుటకు ఉపయోగించు "పరికరం" ఏది?

ఇది యేసుప్రభువు తన మొదటి రాకడలో మొదటి కోత యందు సాధనగా ఉపయోగించిన 'చేట' అనగా అతని మాటలు లేక దేవుని వాక్యాలు సత్యము అనుదానివలె అదే విధమైన పరికరంగా ఈ కోతయందు కూడా ఉపయోగించనైయున్నాడు.!!

ఇచ్చుట మాత్రమే,ఈ సువార్త యుగపు అంతమందు ఈ లేఖనాల సత్యాలు క్రొత్తదిగా అగుపిస్తుంది గానీ వాస్తవానికి అది నిజంగా వున్నటువంటిది.



ఇది పరిశుద్ధ
గ్రంథంలో చాలా ఆది
సత్యాలు.

అవును! ఇది కొడవలి వలె
చాలా పదునుగా
వుంటుంది.!

అందువలన ఇచ్చట కూడా
"రాయబారులు" లేక "దూతలు"
రెండవ కోతపనియందు వేరుపరిచే కార్యాన్ని క్రమముగా చేపట్టునప్పుడు అదే
సత్యములను ఉపయోగిస్తారు. అనగా.....

➡ **దేవుని యొక్క వాక్యం.**

**అవును! సత్యము అనునది ఒక పదునైన కొడవలి వలె**
**వేరుపరచుటను చేస్తుంది.!!**

ప్రస్తుతం మనం ఈ ఆఖరి వేరుపరిచే పనిని గ్రహిద్దాం ఇందులో
చదివిన విధంగా

**మత్తాయి 13:30**

"....కోతకాలమందు గురుగులను ముందుగాకూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు
కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో...."

వీటన్నిటికి గల అర్థమేమి?

చూద్దాం....!



"గురుగులను
ముందుగా కూర్చి
వాటిని కాల్చివేయుటకు
కట్టలుకట్టి"


ఇది సత్యమును ప్రకటించినప్పటికి ఎవరైతే సత్యమును తిరస్కరిస్తారో వారియెడలను మరియు వారి సొంత తప్పులను కాపాడుకొనేందుకు కోరుకొను వారియెడలను కలుగు ప్రభావమునకు సూచనగా వుంది.



వారందరూ గుంపులుగా సమకూడి తమ తప్పులపై మరియు తప్పుడు బోధలపై / సిద్ధాంతాలపై తమ విశ్వాసాన్ని స్థిరపరచుకోవడానికి మరియు సమర్థించుకొనుటకు సమూహాలుగా సమకూడుతారు.

For example,






నేటి రోజుల్లో ఈ “కట్టలు” అన్నియు అధిక సంఖ్యలో సంఘ సంస్థలుగా పెరుగుచున్నది.



**క్రైస్తవ్యం మధ్యలో గల సంస్థల (Denamination) సంఖ్యను మీరు గుర్తించారా?**

అవి క్రైస్తవ్యంలోనే 750/42000 సంస్థలుగా వుండి ప్రతీరోజూ కూడా ముందుకు పెరుగుతూనే వున్నవని చెప్పబడుతుంది.

**మా కాలంలోనే ఇది ఒక వింతైన సహజలక్షణమై యున్నది.**

వాస్తవానికి ఇవన్నియు 'కట్టలే'.....!!

ఈ కట్టలు / సంఘాలు నుంచి ఒకరు వెలుపలికి విడుదలవ్వడం చాలా చాలా క్లిష్టమైనదిగానూ మరియు స్వచ్ఛంద పరిశుద్ధ గ్రంథం ధ్యానాలలో (**Independent bible study**) వ్యక్తపరిచే స్వాతంత్రంను కూడా నిరోధించడం మరింత ఎక్కువగా పెరుగుతున్నది.ఇంతగా ఇలా ప్రతి రోజు ఈ "కట్టెలు కట్టడం" మరింత బిగుతు చేయబడుతుంది / గట్టిగా కట్టబడుతుంది.

ఉదా:- సంఘానికి తెలియకుండా లేక పాస్టర్ కి తెలియకుండా నీవు ఒక బైబిల్ స్టడీ తరగతికి హాజరైతే నిన్ను ఈ విధంగా ప్రశ్నిస్తారు.

**"సంఘము యొక్క అనుమతి లేకుండా నీవు ఎలా ఆ బైబిల్ స్టడీ నందు హాజరు అవుతావు / కలుసుకుంటావు?**

**.....వాటిని కాల్చివేయుటకు**

ఇది యూదుల కోతయందు ఉపయోగించబడిన సూచనవలె ఈ అసత్య సిద్ధాంతాలను మరియు గొప్ప తప్పుడు వ్యవస్థను పూర్తిగా నాశనం చేయు/నిర్మూలం చేయునదిగా దేవుని న్యాయ తీర్పును చిహ్నముగా సూచించబడింది.

**ఇది సువార్త యుగపు అంతిమ లక్షణమై యున్నది** కాని దానికన్నా ముందు "గోధుమ" **తరగతికి వారికి ఏమి సంభవిస్తుంది?**

మనం చదువుతాం....

**"గోధుమలను నా కొట్టులో చేర్చిపెట్టుడని"**

ఇది సూచించునదేమనగా పరిశుద్ధ గ్రంథంలోని సత్యములను ప్రకటించడం ద్వారా క్రైస్తవుల మధ్యలో 'గోధుమ' తరగతి వారు ఎలా తప్పు / అసత్యమనే "పొలం" నుంచి బయటకు తేబడుతారో దానిని సూచిస్తున్నది ఇది కత్తిరించే లేక వేరుపరిచే పదునైన కొడవలి అగును.

కొట్టు అనగా ఇచ్చట గోధుమలను (పక్వానికి)పండించుటకు దోహదపడే స్థలం లేక పరిస్థితిని సూచిస్తున్నది.

ఇచ్చట ఈ చిహ్నము / సంకేతము ఒకే నిజమైన సంఘంలోనికి మరియు

ప్రభువుతోనూ,సత్యంలోనూ వున్న ఇతర సహోదరులలోనూ ఐక్యతను మరియు సహవాసమును కలిగియుండుటకు కు సమకూడుటను సూచిస్తున్నది.

దీనినే క్రింది వాక్యమందు వివరించబడిన విధంగా

**1తిమోతి 3:15**

**“.....దేవుని మందిర ములో, అనగా జీవముగల దేవుని సంఘములో, జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను.ఆ సంఘము సత్యమునకు స్తంభమును,ఆధారమునై యున్నది.”**

అవును! ఈ “కొట్లులో” వున్న స్థితిలో అనగా సత్యంతో వున్న సహవాసంలో “గోధుమలు” రెండు ప్రధాన లక్షణములు లేక తరగతులను అభివృద్ధి పరచుకుంటుంది.

పరిపూర్ణముగా పండినది / పరిణతి చెందినది మరియు **కుమారుని స్వరూపంలోనికి పరిణతి** చెందినవారై చిన్న మందగా అగుదురు. (లూకా 12:32)

అపరిపూర్ణముగా పండినది లేక అందులో కొంతవరకు మాత్రమే పరిణతి చెందినది (తప్పిపోయినవారు)

**గొప్ప సమూహముగా అగుదురు.(ప్రకటన 7:9)**

**మొదటి రెండు కోతలు కూడా సంఘమునకు లేక వధువు తరగతికి సభ్యులను సమకూర్చుట కొరకు లేక ఎన్నుకొనుట కొరకు జరుగునవి.**

”ఇది గొప్ప రక్షణ” (హెబ్రీ 2:3,4)మరియు ఇదే విధంగా ఈ వాక్యమందు కూడా చదువుతాం.

**రోమా 2:9,10**

**“..... మొదట యూదునికి గ్రీసుదేశస్థునికికూడ.....”**

ప్రస్తుతం పరిశుద్ధ గ్రంథమందు చివరి కోతకు మనం వెళ్దాం.

# వెయ్యేళ్ల యుగం/మెస్సీయా యుగపు కోత

ఇచ్చుట పొలము అనునది సమస్త ప్రపంచమానవాళిగా వుంది.
దీనికి ముందు ఇరుకోతలయొక్క తరుగు / వ్యర్థముగా ఇచ్చుట దీనిని పేర్కొనబడింది. అనగా



**"పొట్టు":-** యేసు ప్రభుని తిరస్కరించిన ఇశ్రాయేలు దేశము మరియు

**"గురుగులు" :-** సత్యమును తిరస్కరించినటువంటి నామకార్థ క్రైస్తవులు మరియు వారు తమ సాంప్రదాయకమైన తప్పులను మరియు అసత్య బోధలు / సిద్దాంతాలను అమితముగా ఇష్టపడువారు.

ఈ "కోత" యందు వీరు భాగస్వామ్యమగుదురు, వీరు కూడా మరణం నుంచి పునరుత్థాన మందు సమస్త మానవాళితో పాటుగా సజీవులుగా చేయబడుదురు.

ఈ "కోత యందు చిహ్నములుగా సూచించబడిన" "గొర్రెలు" మరియు "మేకలు" యొక్క వేరురుచుటగా నున్నది.

**దీని అర్థమేమి??**

ఈ కోత యొక్క వివరములను ఇందులో చదువుతాం

**మత్తాయి25:31-46**

“తన మహిమతో మనుష్యకుమారుడును ఆయనతోకూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడైయుండును. అప్పుడు సమస్త జనములు ఆయనయెదుట పోగు చేయబడుదురు గొల్లవాడు మేకలలోనుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును. అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి నా తండ్రిచేత ఆశీర్వదింపబడినవారలారా, రండి లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి దప్పి గొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి దిగంబరినై యుంటిని, నాకు బట్ట లిచ్చితిరి రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును అందుకు నీతిమంతులు ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొని యుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొని యుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను, చూచి, నీయొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచి శపింప బడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టలేదు దప్పి గొంటిని, మీరు నాకు దాహమియ్యలేదు పరదేశినై యుంటిని, మీరు నన్ను చేర్చుకొనలేదు దిగంబరినై యుంటిని, మీరు నాకు బట్టలియ్యలేదు రోగినై చెరసాలలో ఉంటిని, మీరు నన్ను చూడ రాలేదని చెప్పును. అందుకు వారును ప్రభువా, మేమెప్పుడు నీవు ఆకలిగొని యుండుటయైనను, దప్పిగొనియుండుటయైనను, పరదేశివైయుండుటయైనను, దిగంబరివై యుండుటయైనను, రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి, నీకు ఉపచారము చేయకపోతిమని ఆయనను అడిగెదరు. అందుకాయన మిక్కిలి అల్పులైన వీరిలో ఒకనికైనను మీరు ఈలాగు చేయలేదు గనుక నాకు చేయలేదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనును. వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు.”

ఇది ఒక ఉపమానం యేసు ప్రభువు వెయ్యేళ్ల తీర్పు దినమున అనగా మెస్సీయా గారి యుగం నందు చేయనైయున్న గొప్ప పనిని / కార్యములను గూర్చి వర్ణించేందుకు ఇది ఉపయోగించబడింది.

31& 32 వాక్యాలలో న్యాయ తీర్పు చేయు గొప్ప సింహాసనమును మరియు పనులను గూర్చి మానవుని కొరకైన దేవుని దైవీక ప్రణాళికలో మూడవ మరియు చివరి “కోతగా” చిహ్నము / సంకేతాలతో వర్ణించబడింది.

## “గొర్రెలు” మరియు “మేకలు” యొక్క సంకేతాల అర్థమేమిటి?

### గొర్రె:-



ఇది ఒక చిహ్నముగా ప్రభువుచే సమస్త మానవాళి యొక్క “మనోనేత్రములు/ గ్రహించగల కన్నులు మరియు చెవులు” తెరువబడుతుంది. అటుతరువాత మానవాళి మధ్య ఒక స్వభావం / గుణపు తరగతి వారిని సూచించుటకు ఇచ్చట ఉపయోగించబడింది. ఈ తరగతి వారు తమ పాపములకు పశ్చాత్తపపడి విధేయత చూపిన వారై లోబడేతత్వంను కల్గి శిక్షణకు అనువైన వారుగా వుందురు.



### మేకలు:-

ఇది ఒక చిహ్నముగా మానవాళియందు గల మరియొక్క తరగతి వారి స్వభావంను సూచించుటకు ఉపయోగించబడింది. వారు దేవుని యొక్క కృపను మరియు కనికరమును అనేక అవకాశాలుగా పొందుకున్న తరువాత కూడా పశ్చాత్తాపం చెందకయు మరియు

తమంతట తమ మొండితనమును కనుపరుస్తూ మరియు తమ ఇష్టపూర్వకమైన విధేయతను కనుపరుస్తూ,పాపపు మార్గాలను విడిచిపెట్టుటకు తిరస్కరించినవారై తమ స్వార్థపుపనులను కొనసాగించువారైయుందురు. ఇందులో ఈ తరగతి వారిని గూర్చి మనం చదువు విధంగా

**యెషయా 26:10**

**"దుష్టులకు దయచూపినను వారు నీతిని నేర్చుకొనరు వారు ధర్మక్షేత్రములో నివసించినను యెహోవా మాహాత్మ్యము ఆలోచింపక అన్యాయము చేయుదురు."**

ఈ కాల వ్యవధి ఎప్పుడైతే ఈ రెండు స్వాభావాలు వ్యక్తమగునో ఈ కాల వ్యవధియే ప్రపంచానికైన న్యాయతీర్పు కాలముగా వున్నది.

అవును! ఇదియే "తీర్పుదినముగా" లేఖనాలలో పలుకబడింది. ఈ వాక్యంలో

**అపొస్తలకార్యములు 17:31**

**"ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మ ృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు."**

ఇది ప్రపంచంను నీతి యందు తీర్పు చేయునప్పటి కాల వ్యవధిగా వున్నది(యెషయా 26:9)

**ఈ చివరికోత యొక్క వేరుపరిచే ప్రక్రియను మనం అర్థంచేసుకోవడం ద్వారా మనం చాలా స్పష్టంగా న్యాయతీర్పు దినం గూర్చియు మరియు అది ఎలా వుంటుందన్న దాన్ని గూర్చియు తెలుసుకుంటాం...!!**

న్యాయ తీర్పు దినమందు అంతయు అనగా ఎవరైతే జీవమునకు "సమర్థులో" మరియు "అసమర్థులో" రుజువు చేయబడుతుంది.

**ఇందులో అది గొర్రెలుగానూ మరియు మేకలు గానూ సూచించబడినది.**

ప్రస్తుతం మనం ఈ "కోత" లేక "న్యాయతీర్పు దినం" యొక్క ప్రక్రియ తెలియపరచు లేఖన భాగములను ధ్యానిద్దాం.

## మత్తాయి 25:35-39

**"నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును అందుకు నీతిమంతులు ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొని యుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి, నీయొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు."**

### ఇది దేనిని అర్థమిచ్చుచున్నది?

దీని అర్థమును మనం చూడడానికి ముందు ఇదే సంగతిని సూచించు వేరొక వాక్యభాగం ను కూడా చూద్దాం.

## ప్రకటన 20:12

**"....మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పు పొందిరి."**

ఇచ్చట "క్రియలు" అని పొందుపరచబడింది న్యాయతీర్పుకైన దానిని గూర్చి స్పష్టంగా మత్తాయి 25:35-39 లో వివరించబడింది.కాని ఈ క్రియలు గూర్చిన అర్థములను మనం చూడకమునుపు మొదటగా ఈ వాక్యాన్ని అర్థంచేసుకుందాం.

మనం జ్ఞాపకం వుంచుకోవల్సినదేమనగా ఈ వాక్యాన్ని రోమన్ క్యాతలిక్ వారు నేరుగా / అక్షరాల అదే విధంగా తీసుకొని ఒకరి మరణసమయంలో దేవుని సింహాసనం ముందు గ్రంథములు విప్పబడి వారి జీవితమందు వారు చేసిన క్రియలను / కార్యకలాపాలను పుస్తకాలుగా తీసుకొని వారికి "తక్షణ" న్యాయతీర్పు జరుగు దానిని సూచిస్తుందని అనుకొనుచున్నారు.

**ఇది నిజమా? ప్రస్తుతం చూద్దాం.?**

క్రింది వాక్యంలోని ముఖ్యమైన నియమావళి /సూత్రం ను అన్వయించినప్పుడు...

**2 తిమోతి 2:15**

**"దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము."**

మనం మొదటగా గ్రహించవల్సినదేమనగా ప్రకటన గ్రంథం మొత్తం సూచనభాష శైలిలో వ్రాయబడింది.కావున ఈ వాక్యంలోని సూచనార్థములను మనం చూద్దాం.

**"మృతులైనవారందరూ"**

ఇది "మహా గొప్ప శ్రమల అంతమందు" ప్రపంచంలోని శేషజీవితంలో జీవించుచున్న సమస్త ప్రజలను సూచిస్తున్నది.(మత్తాయి 24:21,22) ఇది ప్రస్తుతం వున్న రెండవ ప్రపంచానికి ముగింపును తేనైయున్నది.ఇవన్నియు యేసుప్రభువు ద్వారా "మృతులుగా" సూచించబడింది (లూకా 9:60)



అవును! ఇది చాలామందికి ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు.రెండవ ప్రపంచపు అంతము అనగా సమస్త మానవాళి కూడా అంతమౌతారని కాని అనేకులు ఇంకనూ సజీవంగా బ్రతికియుందురని క్రింది వాక్యమందు మనం చదువుతాం.

**జెకర్యా 14:16**

**"మరియు యెరూషలేముమీదికి వచ్చిన అన్యజనులలో శేషించినవారందరును సైన్యములకు అధిపతియగు యెహోవా యను రాజునకు మ్రొక్కుటకును పర్ణశాలపండుగ ఆచరించుటకును ఏటేట వత్తురు."**

**దీనిని మీరు చూచారా ? ఇది స్పష్టంగా లేదా?**

ప్రకటన 20:12 లోని వాక్యానికి గల అర్థము చూచుటను కొనసాగిద్దాం.

**ఆ సింహాసనము యెదుట నిలువబడియుండుట:-**

ఇది వాస్తవంగా సంకేతముగా ఈ ప్రపంచపు న్యాయ తీర్పు ప్రక్రియ ప్రారంభించబడి మరియు కొనసాగుతుండుటను సూచిస్తున్నది.

**అవును! ప్రపంచపు న్యాయతీర్పు దినము మొదలైంది.**



**మనం న్యాయ స్థానానికి వెళ్ళి చూచినట్లయితే న్యాయస్థాన గధిలోనికి న్యాయమూర్తి ప్రవేశించినప్పుడు మరియు న్యాయ విచారణ ప్రక్రియలు ప్రారంభించినప్పుడు అచ్చట అందరిని నిలబడుటకు పిలుస్తారు కదా?**

అవును! ఇది ప్రపంచ మానవాళికి విచారణ ప్రారంభిస్తున్న దానిని సూచిస్తున్నది.




## “గ్రంథములు”:-

ఇది “ఒక పుస్తకాన్ని / గ్రంథాన్ని” (యెషయా 29:18) అనగా యెహోవా గ్రంథమును (యెషయా 34:16) ఇది వేరొకటి కాదు కానీ పరిశుద్ధ గ్రంథం ను అందులోని 66 పుస్తకములును సూచిస్తున్నది.

అవును! ఈ గ్రంథములు అనునది అరవై ఆరు పుస్తకాలుగాగల దేవుని వాక్యాలును సూచిస్తున్నది.!

## “విప్పబడెను”



ఇది వాస్తవానికి పరిశుద్ధ గ్రంథం “తాళం” వేయబడి యున్న స్థితికి సూచనగా వుంది. మరియు పరిశుద్ధ గ్రంథంని గూడమైన భాషతోనూ, ఉపమాన భాషతోనూ మరియు సులభంగా గ్రహింపకుండునట్లు చెప్పుట (మత్తాయి 13:13)తోనూ కలిగియున్నది.

ఇది ప్రపంచం అటుతరువాత దేవుని జ్ఞానముతో (హబక్కూకు 2:14) నింపబడు విధంగా వెల్లడి / బహిర్గతం చేయబడి స్పష్టంగా వివరించబడుతుంది.

వాస్తవానికి! సమస్త శరీరులపైన నా ఆత్మను కుమ్మరించెదను. అను దేవుని చిత్తప్రకారం పరిశుద్ధ గ్రంథం సత్యమును అర్థం చేసుకొనుటకు /

గ్రహించుటకు సమస్త మానవాళి యొక్క "మనోనేత్రములు" తెరువబడును.

**"జీవగ్రంథమను వేరొక గ్రంథం విప్పబడెను"**

ఇచ్చట జీవగ్రంథము అనునది సంకేతముగా,న్యాయతీర్పుదినమున ఒకరి జీవితపు అన్ని విలువలను పొందుపరచినదిగా సూచించబడింది.

ఇది నిత్యజీవానికి తగినవారుగా మానవులలో ఎవరూ తమ యోగ్యతను కనుపరుచుటను ప్రారంభిస్తారో అట్టి వారందరిదీ పొందుపరచబడియున్నది అని చెప్పుచున్న ఒక సూచన పద్ధతి ఇది.

ఈ సువార్త యుగంలో సంఘ తరగతికి యోగ్యమైన సభ్యులను భద్రపరచబడియున్నదని యేసు ప్రభువు వారు కూడా సూచించిన విధంగా వున్నది.మనం క్రింది వాక్యమందు చదువువిధంగా..

**ప్రకటన 3:5**

**"జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును జీవ గ్రంథములో నుండి అతని పేరెంతమాత్రమును తుడుపు పెట్టక, నాతండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును."**

**ఇది కూడా గమనించండి:-** 'తెరువబడింది' అను పదము ఒక పని యొక్క ప్రారంభాన్ని సూచిస్తున్నది.అనేకులు అనుకున్నట్లు ముందుగా కాదు కానీ తరువాత మత్రమే.

**ఈ గ్రంథముల యందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పుపొందిరి.**

ఇది న్యాయ తీర్పుయొక్క ప్రక్రియను చాలా స్పష్టంగా సూచిస్తున్నది మరియు ప్రజలు ఈ "గ్రంథముల యందు వ్రాయబడియున్నవాటిని గ్రహింపునకు" వచ్చిన తరువాత వారి "క్రియలును" బట్టి వారు పరీక్షింపబడుదురు.లేక మరొక్క మాటల్లో చెప్పాలంటే దేవుని వాక్యపు సత్యము అని మనం చాలా స్పష్టంగా ఇందులో చదువుతాం.

## కీర్తనలు 96:13

**"…..తీర్పు తీర్చుటకై యెహోవా వేంచేయు చున్నాడు న్యాయమునుబట్టి లోకమునకు తన విశ్వాస్యతను బట్టి జనములకు ఆయన తీర్పు తీర్చును."**

**అవును! ఇది ఇచ్చట వున్నది!!**

**ప్రస్తుతం ఈక్రియలు అనగానేమి?**

మనం ఈ వాక్యంలోనికి తిరిగి వెళ్దాం.

## మత్తాయి 25:35-39

**"నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి దప్పి గొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి దిగంబరినై యుంటిని, నాకు బట్ట లిచ్చితిరి రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును అందుకు నీతిమంతులుప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొని యుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి, నీయొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు."**

**అవును! ఇచ్చట ఆ "క్రియలు" వున్నదా?**

**దాని అర్థమేమి?**

గుర్తించుకొనండి. అదేమనగా ఇది శబ్దార్థప్రకారమైన సాదారణ భాష కాదుకానీ ఇది యేసుప్రభువు యొక్క ఉపమానం అందువలన ఇప్పుడు ఉపమానార్థములను చూద్దాం.

### వాక్యం 35 " నేను ఆకలిగొంటిని……దప్పిగొంటిని"

ఖచ్చితంగా దేవుని రాజ్యంలో మరియు న్యాయతీర్పు దినమందు యదార్థమైన ఆహారానికి మరియు నీటికి కరువు వుండదు.కావున ఇది ఒక సంకేతపరమైన వర్ణనగా,"ఆకలి" మరియు దప్పిక అనునది ఆత్మీయమైన ఆహారమును మరియు

ఆత్మీయమైన నీళ్ళుగా సత్యవాక్యమున్నదని ఇందులో చదువుతాం.

**యిర్మీయా 15:16**

**“నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితిని సైన్యముల కధిపతివగు యెహోవా, దేవా, నీ పేరు నాకు పెట్టబడెను గనుక నీ మాటలు నాకు సంతోషమును నా హృదయమునకు ఆనందమును కలుగజేయుచున్నవి.”**

**ప్రకటన 22:17**

**“ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పు చున్నారు వినువాడును రమ్ము అని చెప్పవలెను దప్పి గొనిన వానిని రానిమ్ము ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము.”**

అటుతరువాత దేవుని రాజ్యంలో పరిశుద్ధ గ్రంథపు జ్ఞానంతో ప్రపంచం స్వయంచాలకంగా నింపబడుతుంది. అని ఒకరు ఆలోచించగా,ఇతరులకి దేవుని వాక్యపు “ఆహారమును” మరియు పానీయమును అందించుటకు అచ్చట ఎలా అవకాశం వుంటుందని ఒకరు ఆశ్చర్యపడవచ్చు. మరియు విభ్రాంతి చెందవచ్చు.



మంచిదే! జవాబు ఏమనగా దేవుడు కూడా వ్యక్తిగతముగా నేర్చుకొనకోరువారికి మరియు ఆ పనిని చేయడానికి వెతుకు వారికి అవకాశములను తెరుస్తాడు. ఈ అద్భుతమైన సంగతిని మనం ఇందులో నిర్ధారించుకోవచ్చును.

**ప్రకటన 22:17**

**"ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు వినువాడును రమ్ము అని చెప్పవలెను దప్పి గొనిన వానిని రానిమ్ము....."**

**అవును! ఎవరైతే ఈ జీవపు దివ్యమైన వాక్యాలను వింటారో వారందరూ కూడా ఇతరులకు సత్యాన్ని తీసుకెళ్ళే దివ్యమైన సేవలోనికి ఆహ్వానించబడుదురు.**

తరువాత మనం "క్రియలు" గూర్చిన వివరణను కొనసాగిద్దాం....

**మత్తాయి 25:35 - "...పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరిబి"**

అవును! "గొర్రె" తరగతి వారు ఇటువంటి ఉత్సాహముతో ప్రేమపూర్వకమైన సేవ చేయుటకు నింపబడుదురు. వారు తమ ఇష్టమైన వారికి బంధువులకును మరియు కుటుంబస్తులకును మాత్రమే కాదు గానీ వారు వారికి తెలియనటువంటి వారికి కూడా లేక వారికి సంబంధం లేని వారికి పరదేశులకు కూడా సేవచేయుటకు ముందుకు వెళ్ళెదరు.!!



అవును! వారి ప్రేమా హృదయం ఎంతో విశాలమైనదిగా దాచుకోలేనంతగా వుండి తమ కుటుంబస్తులకును మరియు బందువులకును మాత్రమే కాక వారు ఎరుగని పరదేశులకు కూడా సత్యసేవ అందించుదురు.

అవును! వారి దైవీక సత్యము దాత్రుత్వముగా అందర్ని కూర్చుకొనుటకు / కలిసియుండుటకు వారికి సంబందంలేని వారియెడలను లేక తెలియని వారి యెడలను వ్యాపిస్తుంది.

**వాక్యం 36 - "దిగంబరినై యుంటిని నాకు బట్టలిచ్చిరి"**

ఇది యదార్థమైన దిగంబరత్వం కాదు ఎందుకనగా కచ్చితంగా అచ్చట దేవునిరాజ్యమందు వస్త్రములకు కొదువయుండనేరదు!!

ఈ దిగంబరత్వం అనునది ఒక సంకేతముగా కప్పబడని / బట్టబయలుగా నున్న అనగా యేసుప్రభువు యొక్క విమోచనా క్రయధన బలియొక్క విలువను కప్పుకోవలసిన అవసరత వున్న ప్రపంచపు మానవాళియొక్క పాపపు స్థితిని సూచిస్తున్నది.

అవును! అచ్చట మేల్కొలపబడుతున్న హిందువులు, ముస్లింలు,బుద్దులు,నాస్తికులు మొదలగువారు కూడా "పాపాలకు ముసుగును కలిగియుండుటకు" ఒక "గొప్ప" అవకాశమని గుర్తించవచ్చు.!!

**అవును! ఏదేను వనం నందు ఆదాముకి మరియు హవ్వకి వస్త్రములు ధరించుటకు కారణమేమి?అని మీకు గుర్తుందా ?**

కాదు! అది తమ శరీర దిగంబరత్వాన్ని కప్పుకొనుటకు కాదు గానీ వారి పాపపు దిగంబరత్వాన్ని కప్పుటకు నిర్ణయించబడిన ఒక కోరిక!!

ఈ దిగంబరత్వమునే పునరుత్థానమందు అనేకులు కప్పబడియుండుటకు అన్వేషించుట సంభవించును.మరియు యేసుప్రభుని మరియు అతను కలువరిలో కార్చిన తన రక్తమును గుర్తించుట ఎంతటి భాగ్యం.

## “రోగినై యుంటిని నన్ను చూడవచ్చితిరి”



మరలా ఈ అనారోగ్యం అనునది యదార్థమైన అనారోగ్యమును సూచించుట లేదు ఎందుకనగా మనం ఆ రాజ్యమును మరియు దాని స్థితిని ఇందులో చదువుతాం.

**యెషయా 33:24**
**“నాకు దేహములో బాగులేదని అందులో నివసించు వాడెవడును అనడు దానిలో నివసించు జనుల దోషము పరిహరింపబడును.”**

కాదు! ఇది యదార్థమైన రోగం కాదు గానీ సమాదులనుండి అనగా పాపపు రోగం అనే సమాదుల నుండి లేచి/మేల్కొపబడినవారై తిరిగి వచ్చువారి పాపపు స్థితిని సూచిస్తున్నది.

“నన్ను చూడవచ్చితిరి.” అనునది సమస్త మానవాళికందరికి పాపపు “మార్గమును” విసర్జించుటకు ప్రోత్సాహిస్తూ మరియు మంచి అలోచనలతో బుద్ధి చెప్పుచూ మొదలైన విధంగా వారికి సేవను మరియు ప్రేమపూర్వకమైన శ్రద్ధ వహించుటకు గల అవకాశమును సూచిస్తున్నది.

వాస్తవానికి అచ్చట ఆలాగు చేయుటకు దర్శించుటకు ఎక్కువ అవకాశం వుంటుంది.!

## “చెరసాలలో వుంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పెను”

అవును! సమాధి మరియు నరకము అనునది ఒక గొప్ప బంధీగ్రుహం/ చెరసాల

## యోహాను 5:28

**"....ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని"**

అవును! ఇది సమాదులనుంచి మృతులు మేల్కొనుట / బయటకు వచ్చుట.

## "నన్ను చూడవచ్చితిరి" అనగా నేమి?

మనం ముందు అంశంనందు చూచిన విధంగానే ప్రార్ధనకు జవాబుగా మృత్తుల నుంచి మేల్కొనెదరు అటువలె ఇది దేవుని యందు విశ్వాసము పెరుగుటకు గొప్ప ప్రోత్సాహకరంగా వుంది.!



అయితే తమకొరకు కుటుంబంలోనూ లేక బందువులలోనూ వీరు తిరిగి రావాలని ఆశించి ప్రార్థించుటకు తమకు ఎవ్వరూ లేకుండా మరణించినవారు అనేకులున్నారు.

**ఉదా:–** అనాథలు,వీధి పిల్లలు దేశ దిమ్మరులు,మానసిక బుద్ధిమాంద్యము గల వారు మొదలగువారు.ఆ సమయమందు 'గొర్రె' తరగతికి చెందినవారు అనగా ఎవరైతే అట్టివారిపై అలోచించి,వారికొరకు ప్రార్థించి మరియు సమాదులనుంచి లేచివచ్చిన వారికి సేవచేయువారు అచ్చట అనేకులుందురు.

**మీ పరిసర ప్రాంతాలలో మీరు రోజూ పనికి వెళ్ళు మార్గాలలో దేశ దిమ్మర్లు శుభ్రత లేకుండా విడువబడిన స్థితిలో మీరు గమనించలేదా?**

**మీరు ఎప్పుడైనా వారి పేర్లను లేక వారి కథలను అడగాలని అలోచన కలిగి యున్నారా?**


**మంచిది!సమాధానం లేదు......!!**

కానీ అత్యుత్తమకాలమందు మానవులలోని "గొ(్రె" తరగతికి చెందినవారు అట్టి ప్రజలను జ్ఞాపకం చేసుకొనుటకు కోరుదురు.

వారు మరణం నుంచి తిరిగి రావాలని ప్రార్థించుదురు.....అట్టి వారు "సమాది" అనే బందీ గ్రుహం పునరుత్థానమైన తరువాత వారికి సేవ చేయుదురు.

అవును! ఇట్టి ప్రేమ మరియు ఉత్సాహము అనే క్రియలే రాజ్యానికి మరియు సహ సమసమాజం మానవాళికి సేవలో వుండును.

ఈ "గొ(్రె" తరగతికి చెందినవారు దేవుని ఆజ్ఞలను కల్గినవారై వారి సహా మానవులకు సేవచేయుటకు ప్రతి మార్గమును / విధానంను మరియు ఉపాయములను కోరుకొనెదరు.



దీనినే మనం ఈ క్రింది వాక్యంలో చదువుతాం..

**మార్కు 12:29-31**

**"అందుకు యేసుప్రధానమైనది ఏదనగా ఇశ్రాయేలూ, వినుము మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞ వీటికంటె ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను"**

కావున ఈ "గొర్రె" తరగతి వారు చేయునదేమనగా రాజు యొక్క "కుడి చేతివైపున" సమకూడుదురు (మత్తాయి 25:33) లేక నీతి మార్గముల యందు వీరు ఆశక్తి కల్గియుందురు గనుక అతనికి అనుకూలము చేయుదురు కావున అనుగ్రహం పొందుదురు.

"మేక" తరగతి వారు "యెడమవైపున" నిలిచి యుందురు. లేక అనీతిమార్గములయందు వీరందరును వుందురు గనుక అనుగ్రహం పొందరు (యెషయా 26:10)





**ఇది 1000 సంవత్సరములుగా క్రమక్రమంగా జరుగు ప్రక్రియ మరియు అందరికి ఒక ఉదారమైన కాల వ్యవధి దేవుడు ఇస్తాడు**

ఎందుకనగా పశ్చాతాపం చెందుటకును మరియు పునరుద్ధరణ / పున:సృష్టి పొందుటకు అని క్రింది వాక్యమందు చదువు విధంగా...

**యెషయా 65:20**

"అక్కడ ఇకను కొద్దిదినములే బ్రదుకు శిశువులుండరు కాలమునిండని ముసలివారుండరు బాలురు నూరు సంవత్సరముల వయస్సుగలవారై చనిపోవుదురు పాపాత్ముడై శాపగ్రస్తుడగువాడు సహితము నూరు సంవత్సరములు...."

అవును! 100 సంవత్సరాల కాల వ్యవధి గరిష్ఠముగా పరిశీలనలో వుంచు కాలముగా అగుపడుచున్నది.

ఇష్టపూర్వకంగా / కావాలనే పాపం చేసే అందరూ 100 సం పైగా అధిగమించరు కానీ దేవుని యొక్క శాపంగా వున్న మరణం అనగా రెండవమారు కలుగు మరణాన్ని (రోమా 6:23) పొందుకుంటారు.వీరి గూర్చినటువంటి వివరాలును ప్రకటన 21:8 లో చదువుతాం.

కావున ఈ మూడవ "కోత" కూడా ముగిస్తుంది చివరిగా ఇందులో మనం చదివిన విధంగా

**మత్తాయి 25:34**

**"అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి నా తండ్రిచేత ఆశీర్వదింపబడినవారలారా, రండి లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి."**



అవును! "గొర్రె" తరగతికి చెందినవారు

**కీర్తనలు 37:29**

**"నీతిమంతులు భూమిని స్వతంత్రించుకొందురు వారు దానిలో నిత్యము నివసించెదరు."**

మనం చదువు విధంగా భూలోక "రాజ్యాన్ని" మరియు

**మత్తాయి 25 46 – "....నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు."**

అని చదువు విధంగా "నిత్యజీవాన్ని" పొందుకుంటారు తరువాత మనం మేకలను గూర్చి ఇందులో చదువుతాం.

**మత్తాయి 25:41**

**"అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచిశపింప బడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి."**

అవును! ఈ "మేక" తరగతికి చెందినవారు "నిత్యాగ్నికి" అనగా వాక్యం 46 లో వీరు "నిత్య శిక్షకును" అని చదువు విధంగా నిత్య శిక్షకు లోనగుదురు.


**అనగా ఇది దేనిని అర్థమిస్తున్నది?**

మనం గుర్తించుకోవల్సినదేమనగా "మేకలు" అనునది ఏలాగు ఒక చిహ్నముగా వున్నదో అదే విధంగానే ఈ నిత్యాగ్ని అనునది కూడా "గురుగులు" మరియు ధాన్యంపై పొట్టు ఊక అను దీన్ని విషయములలో వలె నాశనమునకు ఒక చిహ్నముగా నున్నది.కానీ ఇచ్చట విత్యాసమేమనగా ముందు రెండు కోతలలోని "పొట్టు" మరియు "గురుగులు" దాని వలె కాకుండా ఇది శాశ్వతమైన మరియు నిత్యత్వమైన నాశనముగా నుండును.

అవును! ఇది ఆఖరి న్యాయతీర్పు మరియు నాశనమునై యున్నది ఇచ్చట ఇది శాశ్వతముగా మరియు ఎప్పటికీ వుండే (పునరుత్థానమే) లేని రెండవ మరణముగా వుంది.

**అందువలన మానవుని కొరకైన దేవుని దైవీక ప్రణాళికలో మూడవ మరియు ఆఖరి కోత దీనితో ముగుస్తుంది.**


మరియు మానవాళి యొక్క సరియైన / ఖచ్చితమైన పరుగు కల కాలం శాశ్వతానికి పరిపూర్ణమైన భూమియందు ఒక జీవితానికి ప్రవేశిస్తుంది.



......ఆమేన్.....

For Private Circulation Only

NOT FOR SALE




For more Subjects contact: MESSENGERS OF CHRIST E-mail: thekingdom1_6@yahoo.com